# వేలం తెచ్చిన గోల

పండక్కి అక్కా బావ వస్తాని ఆరోజే ఉత్తరం వచ్చింది. అది చదువుతూవుంటే పోయిన సంక్రాంతికి జరిగిన విషయాలన్నీ జ్ఞాపకంవచ్చి మనస్సుకలచివేశాయి.

పోయినసారి పండుగ రెండు రోజులుందనగా బావవచ్చాడు. అక్కయ్య కాపురానికి వెళ్ళింతరువాత బావరావటం అదే మొదటిసారి. వస్తూనే "హలో అమ్మాజీ!" అంటూ మునపటిలాగే నన్ను ఎత్తుకోవచ్చాడు. నాకు సిగ్గేసి వెనక్కి తగ్గాను. అప్పుడే లోపలనుండి వచ్చిన అక్క— "అహాహా మునుపటి అమ్మాజీ కాదండోయ్ కాస్త పెద్దదయింది. ఫిఫ్తఫారం చదువుతోంది. మీరు కాస్త తగ్గాలి" అంది నవ్వుతూ.

బావ నావంక తేరిపారచూచి నేను వెనక్కి తగ్గినా నా చెయ్యి పట్టుకుని తన వళ్ళోకూర్చో పెట్టుకుని "మీ అందరికి ఎంత పెద్దదయినా నాకుమాత్రం యింకా చంటిపాపే! ఏం అమ్మాజీ! అంతే కదూ!" అని అడిగాడు.

బావ యిదివరకు వచ్చినప్పుడల్లా మళ్లీ వెళ్ళేవరకు నన్ను వదిలి వుండేవాడుకాదు. నేను కూడా బావతోనే భోజనం, బావతోనే బజారు. బావతోనే పడక అంతా బావే లోకంగా గడిపేదాన్ని. అలాంటిది బావకు బొంబాయిలో వుద్యోగం అవటంవల్ల రెండు సంవత్సరాలుగా మావూరు రాలేకపోయాడు. ఆఖరికి బావని వదిలి వుండలేక అక్క నాన్నని తీసుకుని బొంబాయి వెళ్ళింది.

బొంబాయి చపాతీల వేడివల్లనో మరేమోగాని అక్క ఆరోగ్యం పాడైంది. బావ ఆమాట వ్రాస్తే నాన్న వెళ్ళి అక్కనితీసుకొచ్చారు. మందులు అవసరం లేకుండానే పుట్టిన వూరు వచ్చిన అక్క ఆరోగ్యం బాగుపడింది.

వంట్లో కులాసా చిక్కగానే బొంబాయి ప్రయాణం కట్టింది అక్క. సంక్రాంతి దగ్గర కొచ్చింది

**లంక శారదాదేవి**

తరువాత వెడుదువుగాని అని, అమ్మ నాన్న బలవంతం చెయ్యటం వల్ల ఆగిపోయింది. నాన్నగారు బావను కూడా పండక్కి రమ్మని ఉత్తరం వ్రాశారు. అక్క కూడా వ్రాసింది. ఈసారి రాకపోతే యిక అసలు బావతో మాట్లాడనని వ్రాయమన్నాను. ఎలా అయితేనేం బావ శలవుపెట్టి వచ్చాడు.

ప్రయాణపు బడలిక తీరేదాకా నిద్రపోయి లేచిన బావ కాఫీ తాగి బట్టలువేసుకు బయటకు పోతూ "అమ్మాజీ! రా!" అని పిలిచాడు. నేను డ్రస్సుమార్చుకు బయలుదేరుదామనుకుంటుండగా అమ్మ పిలిచింది. విసుక్కుంటూ లోపలకుపోయాను. అమ్మ నన్ను చాటుగాపిల్చి- "చూడు! అమ్మాజీ! అతగాడితో అలా గెంతుకుంటూ బజారుపోతే యిప్పటికే పెళ్లికాలేదని నోళ్లునొక్కుకునే యిరుగమ్మ పొరుగమ్మ కళ్లల్లో నిప్పులుపోసుకుంటారు. వద్దమ్మా! వెళ్లద్దు" అంది. అమ్మమాటకు అడ్డు చెప్పటం ఎప్పుడూ లేదు. అక్క వెళ్ళి బావతో ఏదో చెప్పింది. బావ ఒంటరిగా వెళ్ళిపోయాడు. బావతో బజారు వెళ్లనీకుండా చేసిన నా పెద్దతనాన్ని తిట్టుకుంటూ వుండిపోయాను

రాత్రి తొమ్మిది గంటలవేళ బావ యింటికి తిరిగి వచ్చాడు. చేతిలోవున్న పొట్లం అక్కకి యిచ్చి ఎవరితోటీ మాట్లాడకుండా మేడమీద గదిలోకి వెళ్లిపోయాడు. ముఖం కూడా అదోమాదిరిగా వుంది. కాసిని ఖబుర్లు చెపుదామని నేను కూడా మేడపైకి వెళ్లాను. అక్కడ బావ చొక్కా అన్నా విప్పకుండా మంచంమీద పడుకుని దూలాలు లెఖపెడుతున్నాడా అన్నట్టు పైకిచూస్తున్నాడు. కొంచెం వూరుకుని "బావా" అని పిలిచాను. పలకలా. దగ్గరగాపోయి చెయ్యి పట్టుకుని "ఏం బావా! అలా వున్నావు" అని అడిగాను. బావ అదిరిపడి నావంక చూచి "ఓ! నువ్వా అమ్మాజీ" అని తిరిగి దూలాలు లెఖపెట్టసాగించాడు.

బావ ముఖంలో ఎప్పుడూ కనపడే చిరునవ్వుగాని ఉత్సాహంగాని కనుపించలా. అతని ప్రవర్తన నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. "నేను బజారు రాలేదని కోపం వచ్చిందా బావా!" అని అడిగాను. ఈసారి బావ బలవంతంగా నవ్వు తెచ్చిపెట్టుకుంటూ "అబ్బే! అదేంకాదు అమ్మాజీ! నన్ను కొంచెంసేపు వంటరిగా వదిలేయ్ నీకు పుణ్యముంటుంది" అన్నాడు. ఈసారి బావ మాటలు నాకు ఆశ్చర్యం కాదు చాలా బాధ కలిగించాయి. బావేనా యిలా మాట్లాడుతోంది అనిపించింది. మళ్ళీ మాట్లాడకుండా క్రిందకు వచ్చాను.

చావడిలో అక్క బావ తెచ్చిన పొట్లం విప్పి చూస్తూంది. అందులో క్రీమ్‌కలర్ శిఫాన్‌చీర ఒకటి అదే రంగులో పరికిణాకు జాకెట్‌కు ఒక గుడ్డ, పాప్యులైను చారల షర్టుగుడ్డ వున్నాయి. చీర అక్కకి పరికిణా గుడ్డ నాకు అని వూహించుకో గలిగాను. కాని షర్టుగుడ్డ ఎవరికో అర్థం కాలేదు. మా యింట్లో మగపిల్లలు ఎవరూ లేరు. నాన్న బావ కూడా తెల్లసిల్కు చొక్కాలు తప్ప చారల చొక్కాలుతొడగరు. మరి ఆ గుడ్డ ఎవరికో అర్థంగాక తికమకపడ్డాను. ఇంతలో అమ్మ లోపలనుంచి "బావను భోజనానికి రమ్మని చెప్పు అమ్మాజీ! అని కేక వేసింది. బావ ఏకాగ్రతను భంగం చెయ్యటానికి యిష్టంలేక పోయినా తప్పని సరిగా పైకిపోయి "బావా! భోజనానికి లే" అన్నాను.

"మీరందరూ కానియ్యండి అమ్మాజీ! నేను యీపూట భోజనం చెయ్యను" అన్నాడు.



"ఏం బావా! అలా వున్నావు ?"అని అడిగాను.

బావకు తప్పకుండా కోపం వచ్చి వుంటుందని గబగబా క్రిందకు పోయి అమ్మకు చెప్పాను. అమ్మ కూడ గాబరాపడుతూ బావకోసం ఎదురుచూస్తూ భోజనానికి పీట మీద కూర్చున్న నాన్నతో చెప్పింది. నాన్న, అమ్మ, అక్క గబగబా పైకివచ్చారు. బావ యింకా దూలాలు లెఖపెడుతూనే వున్నాడు. నాన్న బావ మంచం దగ్గిరగా వెళ్ళి—"కాళ్లు కడుక్కు రావోయ్! భోజనం చేదాం—" అన్నారు. అంతవరకు ఏ ప్రపంచంలో వున్నాడో కాని బావ నాన్న మాటకు వులికిపడి లేచి మంచంమీద కూర్చుని మా అందరి వంక అదోమాదిరిగా చూస్తూ "నాకివాళ వంట్లో ఏమీ బాగు లేదు. మీరు భోజనం చెయ్యండి" అన్నాడు.

"అలా అయితే డాక్టరుకు కబురు పంపుదాం" అని బావతో అని నాతో "అమ్మాజీ! సుబ్బడిని వెళ్లి సుందరరావుగారిని తీసుకు

# వేలంతెచ్చిన గోల ★

రమ్మని చెప్పు" అన్నారు నాన్న. ఇంతలో బావ అడ్డు తగిలి "యీ మాత్రం భాగ్యానికి డాక్టరూ, మందు ఎందుకండి. నాకోసం మీరు కూడా యింకా కూర్చోవటం దేనికి? అప్పుడే పదవుతూంది మీరు వెళ్లి భోంచెయ్యండి" అని గోడవేపు తిరిగి పడుకున్నాడు. ఇక చేసేదేంలేక అక్కని అక్కడ వదిలి మేమంతా కిందికి వచ్చాం.

అన్నంముందర కూర్చున్నామే గాని ఎవరికీ వుత్సాహం లేదు. అమ్మ గుడ్లనీరు కక్కుకుంటూ "పాపిష్టిదాన్ని అమ్మాజీని అతడితో బజారు వెళ్లద్దన్నాను. అతనికి కోపంవచ్చి వుంటుంది" అంది. అమ్మ తెలివితక్కువకు నాన్నగారు చివాట్లు పెట్టారు.

* * *

మరునాడు కూడా బావ అలానే వున్నాడు. నాన్న అక్కని పిలిచి "ఏమమ్మా! మీ యిద్దరూ ఏదన్నా మాటామాటాగాని..." అనబోయే లోపల అక్క అందుకుని "అబ్బే అటువంటిదేమీ లేదు నాన్నారూ!" అంది. మరి బావ మౌనవ్రతానికి కారణం ఏమిటో ఎంత బుర్ర బగలగొట్టుకున్నా అర్థంకాలా.

మధ్యాహ్నం భోజనాలముందర బావను ఉత్సాహపరుద్దామని నాన్నగారు "ఏమోయి యీసారి నువ్వు "ట్వీడు" కుట్టించుకుంటావా! మంచి సిల్కుపంచలు వచ్చాయి తీయమంటావా" అని అడిగేసరికి బావ ముఖంలో పెద్ద మార్పు కనిపించింది. "మీయిష్టం" అని ఒక్కక్షణం వూరుకుని చివాల్న లేచి నాన్నగారితో మాత్రం "క్షమించండి" అని చెయ్యి కడుక్కుని గబగబా మైకి వెళ్ళిపోయాడు.

నాన్నగారూ మేమూ నిర్విణ్ణులమైపోయాం. ప్రతిసారి వచ్చినప్పుడల్లా నాకు ఫలాని సూటు కావాలి అని అడిగి కొనిపించుకునే బావ యీ ప్రవర్తన మమ్మల్ని పిచ్చివాళ్ళను చేసింది. నాన్నగారు కూడా వెండి కంచంలోనే చెయ్యి కడుక్కు లేచిపోయారు. అమ్మ దిగులుగా అక్కనిచూస్తూ "రాత్రి అతడు ఏమన్నా కారణం చెప్పాడటే" అంది. అక్క వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ మాట్లాడలేక "లేదు" అన్నట్టు తలకాయ తిప్పి వూరుకుంది. అమ్మ దీనంగా నా వంకచూస్తూ "అమ్మాజీ! బావ మనస్సులో దిగులు ఏమిటో నువ్వే కనుక్కోవాలి తల్లీ! యిక మా చేత కాదు" అంది. నేను కూడా అందుకే నిశ్చయించుకున్నాను. అన్నము వదిలి లేచి చెయ్యి కడుక్కుని మేడమీద గదిలోకి వెళ్ళాను. అక్కడ వున్న కుర్చీ బావ మంచం దగ్గరిగా లాక్కుని కూర్చుని "ఏం బావా! మావల్ల ఏమైనా తప్పు వుంటే క్షమించాలిగాని యిలా తింటున్న అన్నం వదిలిపెట్టి వస్తే మాకెంత బాధగా వుంటుంది. నాన్నగారు కూడా భోజనం పూర్తి కాకుండానే లేచిపోయారు. నిన్నటి నుంచి మా హృదయాలు ఎలా

"మన రామానికి మూడొందలు జీతంకదా! అంత డబ్బు ఏం చేస్తున్నాడో బోధపడటం లేదు. తనదగ్గిర నిన్నా ఏమీ డబ్బులేదన్నాడు; ఇవ్వాళా లేదన్నాడు."

"ఏం? నిన్నేమైనా అప్పు అడిగాడా?"

"అబ్బే! నేనే వాణ్ణి అడుగుదామని చూస్తున్నాను.

వున్నాయో గమనించావా! అసలు సంగతి ఏమిటో చెప్పు బావా! అని జాలిగా అడిగాను.

బావ ఒక క్షణం వూరుకుని "అవును అమ్మాజీ! నేను చేసింది చాల పొరపాటని తెలుసు. కాని అసలే బాధపడుతున్న నా హృదయానికి మీ నాన్నగారి ప్రశ్న శూలంలాగా తగిలింది. ఆ క్షణంలో యుక్తాయుక్త విచక్షణ లేకుండా ప్రవర్తించాను. దానికి యిప్పుడు బాధపడుతున్నాను" అన్నాడు. నీ హృదయాన్ని అంతగా బాధపెట్టే విషయం ఏమిటో మాతో చెప్పకూడదా బావా?" అని అడిగాను.

బావ వకనిట్టూర్పు విడిచి "ఏముం[?] అమ్మాజీ! మనస్సులో బాధ యింకొకరితో చెప్పితే తగ్గుతుందంటారు. నిన్నసాయంకాలం నేను బజారు వెళ్లిన సంగతి నీకు తెలుసు గదా! నాలుగుబజార్లు తిరిగి 'యీవినింగ్ మార్కెట్'కు వెళ్ళాను. అక్కడవక పెద్దగుంపు పోగైవుంది అది ఏమిటో చూడాలన్న ఆశతో నేనుకూడా గుంపులోకి జొరపడ్డాను. గుంపుమధ్య ఒక పెట్టెమీద



కోతిపిల్ల కోమలం

ఫోటో: ఎస్. వి. కె. పర్వతాలు (మద్రాసు)

షావుకారు కూర్చుని తన చుట్టూ వున్న అనేక రకాల గుడ్డలను వేలాంలో అమ్ముతున్నాడు నిన్న నేను యింటికి తెచ్చిన చీర అప్పుడే వేలం ప్రారంభించాడు. ఆ చీర చూడటానికి చాలాగుంది. మా అక్క యిదివరలో చాలాసార్లు 'క్రీమ్‌కలర్' శిఫాన్ కావాలని అడిగిందికూడ. అందుకు అది కొనాలని అనిపించింది. కాని నాకు వేలంలో వస్తువులుకొనటం అంటే అసహ్యం, భయంకూడా. చిన్నప్పుడు ఒకసారి యిలాగే మంచి 'ఫౌంటెన్ పెన్' ఒకటి వేలంలోకొని స్కూలుకు తీసుకు వెళ్లాను. అక్కడ పోలీసు యినస్పెక్టరుగారి అబ్బాయి ఒకడు అది తనదేనని, రెండు రోజులక్రింద దానిని ఎవరో 'డ్రిల్లు' క్లాసులో దొంగిలించారని అది నా దగ్గర వుంది కాబట్టి నేనే దొంగనని 'హెడ్ మాష్టర్'గారితో 'రిపోర్టు' చెయ్యటం, చివరకు నాన్నగారు నేను పోలీసు స్టేషన్‌కు పోవలసి రావటం, అక్కడ నేను ఆ పెన్ను దొంగిలించలేదని వేలంలోకొన్నానని ఎంత చెప్పినా యినస్పెక్టరుగారు నమ్మక నేను దొంగనని నామీద కేసుపెడతానని బెదిరించటం, దాంతో ఆ పెన్ను ఆయనకు సమర్పించి నమస్కరించటం జరిగింది. అందుకని వేలంలో వస్తువులుకొనటం నాకు చాలా భయం.

# ★ వేలం తెచ్చిన గోల ★

కాని నా చుట్టూ వున్న వాళ్ళు విరగబడి కొనటంతో నాకు కూడా కొనాలని బుద్ధిపుట్టింది. అందుకని చీర, పరికిణా జాకెట్టుగుడ్డలుకొని వచ్చేదామనుకుంటుండగా షాహుకారు ఒక పట్టుగుడ్డ తీసి వేలం ప్రారంభించాడు. మొదటగా "రెండు రూపాయల"మీద 'పాట' ప్రారంభించాడు. ఇంతలో గుంపులో ఒక మూలనుంచి "రెండుం బేడ" అన్నమాట సన్నగా వినిపించింది. షాహుకారుతోసహా మేమందరము ఆవైపుచూచాము. అక్కడ ఒక పది పన్నెండేళ్ళ పిల్లవాడు నుంచుని వున్నాడు. తొడుక్కున్న చొక్కా లాగూ దాదాపు శిధిలావస్థలో వున్నాయి. "పాట" పెంచింది ఆ కుర్రాడే. "పెట్రోమేక్సు లైటు" కాంతిలో ధగధగమెరిసే గుడ్డవంక ఆశతో చూస్తున్న అతనికి మేమందరము అతని వంక చూస్తున్నామని తెలియగానే చాలా సిగ్గుపడిపోయాడు. గుంపంతా వక్కసారి గొల్లున నవ్వారు. దాంతో ఆ కుర్రవాడు మరీ కుంచుకపోయాడు.

షాహుకారుకూడ అతని వంక మహాపాడేవులే "బేడ" అన్నట్టు చూస్తూ-"మొత్తం మూడు గజాల పట్టుగుడ్డ పావులైనది. రెండుం బేడ" అన్నాడు. మరొకరు "రెండుం పావలా" అన్నారు. ఆ అబ్బాయి తన చేతిలో డబ్బు లెఖ్ఖ పెట్టుకుంటూ "రెండు రూపాయల ఆరణాలు" అన్నాడు. ఈ విధంగా "పాట" పెరిగి మూడు రూపాయల పదణాల వరకు వచ్చింది. ఆ అబ్బాయి మాటిమాటికి తన చేతిలో చిల్లర లెఖ్ఖపెట్టుకుంటూ "పాట" పెంచుతూనే వచ్చాడు. ఇంతలో కేవలం పంతంకోసం అన్నట్టు ఒక సూటువాలా "నాలుగు రూపాయలు" అన్నాడు. ఆ కుర్రవాడు ఆదుర్దాగా తన చేతిలో చిల్లర లెఖ్ఖ పెట్టుకుని దీనంగా గుడ్డవంకచూస్తూ నిట్టూర్పువిడచి వూరుకున్నాడు. సూటువాలా ఆకుర్రాడివంకచూచి ఒక వెకిలినవ్వు నవ్వాడు. నాకు ఆ సూటువాలామీద విపరీతంగా కోపంవచ్చింది. పాపం ఆకుర్రాడు ఎంతో ఆశతో కొనుక్కోవాలని చూసిన గుడ్డని అతను అలా పాడు చెయ్యటం నేను సహించలేకపోయాను. ఎలాగైనా ఆ గుడ్డని ఆకుర్రాడికి కొని యివ్వాలని నిశ్చయించుకున్నాను. ఇంతలో షావుకారు "పట్టుగుడ్డ నాలుగు రూపాయలు. వకసారి రొండోసారి. మూడో......" అనబోతున్నాడు. నాకు వళ్లు తెలియలేదు. 'పది రూపాయలు' అని బిగ్గరగా అరచాను. గుంపంతా విచిత్రంగా నావంక చూచారు. సూటువాలా నావైపు కొరకొరచూస్తూ వెళ్లిపోయాడు. తను ఎప్పుడూ అనుకోని ధర ఆగుడ్డకు వచ్చినందుకు సంతోషిస్తూ షావుకారు ఆ గుడ్డ నామీదకు విసిరాడు. లైటు కాంతిలో దూరంనుంచి ధగధగ మెరిసిన ఆ గుడ్డ దగ్గరకు రాగానే పదిరూపాయల వెల చెయ్యదని తెలిసిపోయింది. ఏమైనా ఆగుడ్డ ఆ అబ్బాయికి కొని యివ్వగలుగుతున్నానుగదా అన్న సంతృప్తితో వెంటనే పదిరూపాయలు చెల్లించి ఆ కుర్రవాడు వున్నవైపు గబగబ నడిచాను. అక్కడకు వెళ్లి చూడగా అతనక్కడ లేదు. అక్కడే నిలబడి వున్న యిద్దరుముగ్గుర్ని ఆ అబ్బాయి ఎక్కడ అని అడిగాను. వాళ్లు నా వంక అదోమాదిరిగా చూస్తూ "మీరు పదిరూపాయలు అనగానే అతను ఏడుస్తూ వెళ్లిపోయినాడు. అని చెప్పారు. నాకు పిచ్చెత్తినట్టయింది. వాడికోసం బజార్లన్నీ తిరిగాను కాని ఎక్కడా కనుపించలా. ఇందాక మీ నాన్నగారు నన్ను "ట్వీడు"కావాలా సిల్కుపంచలుకావాలా" అని అడిగేసరికి ఏడుస్తూ వెళ్ళిపోయిన ఆ అబ్బాయి రూపం నాకళ్ళముందు కనిపించింది. అందుకని అలా లేచివచ్చాను" అంటూ బావ తనకథ ముగించాడు.

బావ విశాలహృదయాన్ని మెచ్చుకుంటూ అతనిముఖం వంకచూసేసరికి బావ ఎంత బాధపడుతున్నాడో తెలిసింది. బావను ఎలా ఓదార్చాలో తెలియక క్రిందకి వచ్చి నాన్నగారితో సంగతంతా చెప్పాను. అక్కడ నిలబడివింటున్న అక్కయ్య, అమ్మలముఖాలు విప్పారాయి. నాన్నగారు పైకివెళ్ళి అనునయవాక్యాలతో బావను ఉత్సాహ



...రించారు. వారి ఉదారహృదయా అప్పటికి బాపముఖం డబ్బులు 'ట్రేడుమాటు' ఖరీదుచేసే డబ్బులో
...న్న మెచ్చుకుంటూ శాస్త్రి గారు విడచిన ఆకాశంలాగ అయింది. బీదపిల్లలకు చొక్కాలాగూలుకొని
...టచిన్న ఉపన్యాసం ఇచ్చారు. వారి కోరికమీద శాస్త్రి గారు పంచిపెట్టారు. ★


